క్లుప్తంగా

ఆన్‌లైన్ మోసాలు అరికట్టండి



డీఆర్‌ఓకు విన్నవిస్తున్న ఏఐవైఎఫ్ నేతలు

రాయచోటి అర్బన్ : ఆన్‌లైన్ షాపింగ్‌ల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ స్పందనలో డీఆర్‌ఓకు విన్నవించారు. ఏఐవైఎఫ్ నేతలతో కలసి మొదటగా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం డీఆర్‌ఓ సత్యనారాయణకు అర్జీ అందచేశారు. ఆయన మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా వేదికగా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఉద్యోగాల కల్పన, మార్ఫింగ్ ఫొటోల ఇలా రకరకాల యువతను మోసం చేస్తున్నారని వీటి నుంచి ప్రజలను రక్షించాలని కోరారు. అధికారులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతోపాటు ఆన్‌లైన్ మోసాల నివారణకు చర్యలు తీసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

వడదెబ్బ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ మహేశ్వర్ రెడ్డి

గాలివీడు : మండల పరిధిలోని వెలిగల్లు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం హెల్త్ సూపర్‌వైజర్ కె.మహేశ్వర్ రెడ్డి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. అవసరమైతే తప్పా ఎండకు బయట తిరగరాదన్నారు. వీలైనన్ని సార్లు మంచినీరు తాగాలని, బయట తిరిగే సమయంలో తలకు టోపీ లేదా రుమాలు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె మహేశ్వర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె : మండలంలో మూడు కేంద్రాలలో జరుగుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలను సోమవారం రాయచోటి డిప్యూటీ డీఈఓ వరలక్ష్మి పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్, జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలని చీఫ్, డిపార్టుమెంట్‌లను కోరింది. అనంతరం ఎంఆర్‌సీలో రికార్డులను పరిశీలించారు.

కొనసాగుతున్న మహాభారత యజ్ఞం



హరికథ గానాన్ని ఆలపిస్తున్న రత్నకుమారి

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో వెలసిన శ్రీ మల్లూరమ్మ ఆలయంలో గత ఐదు రోజులుగా మహాభారత యజ్ఞ మహోత్సవం కొనసాగుతున్నది. ప్రముఖ భాగవతారణి రత్నకుమారిచే సోమవారం కురుపాండవ జననం కార్యక్రమం కళ్లకు కట్టినట్లు హరికథ తెలియజేశారు. అదే విధంగా రాత్రి నాటక కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా హాకీ టోర్నమెంట్

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో సోమవారం నిర్వహించిన సీనియర్ హాకీ క్రీడాకారుడు దీపక్ దేవ్ ఆనంద్‌కుమార్ మెమోరియల్ హాకీ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. డీఎస్ఏ చీఫ్ కోచ్ ఎస్.వి.పి. అమృత్‌రాజ్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా హాకీ జట్టులో దీపక్ చక్కటి ఆటతీరును కనబరిచి జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించేవారన్నారు. సీనియర్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. హాకీ సీనియర్ శిక్షకుడు ఆకుల రమేష్‌బాబు, పి. కల్యాణ్‌కుమార్, దీపక్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

అక్రమాస్తుల రక్షణకే బీజేపీలోకి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి తన అక్రమాస్తులు కాపాడుకోవడానికే బీజేపీలో చేరారని డీసీసీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం నగరంలోని ఇందిరాభవన్‌లో ఆయన మాట్లాడుతూ చివరి బంతి ఆటగాడు నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి తన ఆస్తులను కాపాడుకోవడానికి బిజెపిలో చేరి నేడు కాంగ్రెస్ పార్టీ పెద్దల మీద వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని ఇష్టానుసారంగా విమర్శిస్తే ఆంధ్రలో తిరగలేని పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. తనని సీఎం చేసిన చేసిన పార్టీని విమర్శిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హితవు పలికారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేద్దాం..

- సందడి వాతావరణంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం
- సర్వేలో ప్రతి ఇంటిని పలకరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నందలూరు: జగనన్న నువ్వే మా భవిష్యత్తులో పాల్గొన్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి



పుల్లంపేట మండలం తిప్పాయిపల్లెలో..



రాజంపేట టౌన్: స్టిక్కర్‌ను అంటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రాయచోటి టౌన్: జగనన్న నువ్వే మా భవిష్యత్తులో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా



గాలివీడు: పాల్గొన్న ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి



పెనగలూరు: పాల్గొన్న నరసింహారెడ్డి, నాయకులు



సిద్దవటం : మాచుపల్లెలో జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సుండుపల్లె (రాయచోటి టౌన్) : వచ్చే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా తిరిగి గెలిపించుకుందామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కోరారు. సోమవారం టి.సుండుపల్లె మండల పరిధిలోని ముదుంపాడు గ్రామంలోని గొంతిపల్లె, పెద్దినేని కాల్వ గ్రామాలలో నిర్వహించిన జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో మాట్లాడారు. జగనన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. అలాగే ప్రజల సమ్మతితోనే ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. వచ్చే ఎన్నికలలో మరింత రెట్టింపు ఉత్సాహంతో సీఎంగా గెలిపించుకొందామని పిలుపునిచ్చారు. అనంతరం ప్రదర్శనకు ఉంచిన తృణ ధాన్యాలు, వాటితో తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. తృణ ధాన్యాలతో వండిన వంటకాలు ఆరోగ్యానికి ఎంతో ఆరోగ్యదాయకమని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ షరీఫ్, మండల జేసీఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, సర్పంచ్ రామస్వామి రెడ్డి, ఆకుల శ్రీనివాసులు, సరోజ, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, హకీం, ఎంపీటీసీ నరసింహాభాను, నాగేశ్వరావు, అమరావతి, ప్రతాపరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి కృష్ణారెడ్డి, ఇర్ఫాన్, నరసింహారెడ్డి, రమణ, ఉప సర్పంచ్ రఫీక్, వైఎస్సార్ సీపీ నాయకులు ఖాదర్ వలి, జయరాం నాయుడు, పవన్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, చింటూ రెడ్డి, బాబు రెడ్డి, సుబ్బరాం, వీరబల్లయ్య నాయుడు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

ఒంటిమిట్ట: పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా భరోసా కల్పించి పేదరిక నిర్మూలన చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యంగా చేసుకొని పాలన చేశారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కోరారు. సోమవారం 'జగనన్న నువ్వే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సీతాపురంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి 'జగనన్నే మా భవిష్యత్తు' పత్రాలను ప్రజలకు అందించి ఈ నాలుగు ఏళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి మండల వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు కృషి చేయాలని కోరారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకొని ఆయన రుణం తీర్చుకోవాలని జెడ్పీటీసీ దార్ల గీతాదేవి తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని తిప్పాయిపల్లి గ్రామంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందజేసిన అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేశవరెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాతపల్లెలో..

రాజంపేట టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని సాతపల్లెలో సోమవారం 10వ వార్డు కౌన్సిలర్ సత్యాల మౌనిక ఆధ్వర్యంలో మానమ్మకం జగన్-జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మౌనికతో పాటు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు జెనుగు కృష్ణారావు, వడ్డే రమణ, సత్యాల రామకృష్ణ ఇంటింటికి వెళ్లి జగన్ ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలకు జరుగుతున్న మేలు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రజల ఇంటికి మా నమ్మకం జగన్- జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మురళి ఆచారి, తాళ్లపాక రాజేష్, కంటి వెంకటేష్, సత్యాల హరిహరులు, కంటి ప్రేమ్, వెంకీ, రేవూరి చిన్నయ్య, మణి, నరేంద్ర, దండు తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేస్తున్న జగనన్నకు మద్దతివ్వండి

సిద్దవటం : కుల, మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతివ్వాలని ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లె గ్రామంలో సోమవారం జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమాన్ని మాచుపల్లె సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, గృహసారథి నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ మేకల క్రిష్టారెడ్డిలు నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు 5 ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలను తెలుసుకొని పుస్తకంలో నమోదు చేశారు. అలాగే ఇంటింటికి స్టికర్‌ను అతికించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి కార్యక్రర్తలు, మహిళలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రుణం తీర్చుకోండి : ఎంపీపీ మేడా

నందలూరు(రాజంపేట) : ప్రతి కుటుంబం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏదో ఒక లబ్ధి పొందారని, వారంతా వచ్చే ఎన్నికల్లో తమ ఓట్లతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలని నందలూరు ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లె అర్బన్ పరిధిలో సర్పంచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నారాయణరాజుపేట, నాగిరెడ్డిపల్లెలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట ఉషా సుబ్బారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కలీంతో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల పరిదిలోని దుద్యాల, గురిగింజకుంట, నారాయణరెడ్డిపల్లె గ్రామాలలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో సోమవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రంలో భాగంగా ప్రజల నుంచి సంక్షేమ పథకాల పట్ల సర్వే నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల సమ్మతితో స్టిక్కర్లను అతికించారు. జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకట రమణారెడ్డి, సర్పంచ్‌లు రఘునాథ్‌రెడ్డి, అలివేలమ్మ, ఎంపీటీసీలు శ్రీధర్‌రెడి, భాగ్యమ్మలున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గాలివీడు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం పూలికుంట, గరుగుపల్లి గ్రామాలలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పంపిణీ బుక్‌లెట్‌లోని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. సంక్షేమాభివృద్ధిని అందజేస్తున్న జగనన్నకు అండగా నిలవాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో పూలికుంట ఎంపీటీసీ చంద్రప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ హరినాథ్ రెడ్డి, గరుగుపల్లి సర్పంచ్ రామాంజుల రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తి రెడ్డి, బీసీ నాయకులు శివగంగాధర్, నాగశేఖర్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండలంలోని కొత్తపల్లె గ్రామం గరుగుపల్లె, పాతవట్టంవాండ్లపల్లె, శ్రీనివాసపురం గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిల సూచనల మేరకు సోమవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మణరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌చంద్ర, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణలు ఇంటింటికి తిరిగి జగనన్న స్టిక్కర్లు, మొబైల్ స్టిక్కర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఓర్సు రెడ్డప్ప, కాకులపల్లి చిన్నరెడ్డి, జేసీపీ వెంకటరమణ, పడిగల వెంకటేశ్వర్లు, రేపన శ్రీరాములు, రమణ, వెంకటేశ్వర్లు, అంజనకుమార్, తుమ్మచెట్ల రమణ, దిబ్బల ఆంజనేయులు, రామ్మోహన్, చిన్నధర్మయ్య, వెంకటరమణ, మహేష్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : జగనన్న రుణం తీర్చుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బిఎల్ నరసింహారెడ్డి అన్నారు. జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం సోమవారం పెనగలూరులో చేపట్టారు. కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్తూ ప్రతి కుటుంబం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీశారు. ప్రతి ఇంటివద్ద స్టిక్కర్ అతికించారు. వినాయక నగర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి నేరుగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి ప్రజలకు ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, ఆకుల చిన్న, సురేష్ రెడ్డి, యానాది నాయుడు, తలమంచి శివారెడ్డి, పెంచలయ్య, షామీర్ బాషా, కె.కృష్ణయ్య, పెనగలూరు సొసైటీ ఉపాధ్యక్షుడు కందల జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం



ఉత్సవమూర్తులకు కల్యాణం నిర్వహించిన దృశ్యం

చిట్వేలి : శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా 11రోజులపాటు మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో ఆఖరి రోజు అయిన సోమవారం స్థానిక సింగనమల వీధిలోని కోదండ రామస్వామి ఆలయంలో ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అలాగే బ్రాహ్మణ వీధిలో వెలసిన రామాలయంలో ఉదయం అభిషేకాలు, హోమాలతోపాటు కల్యాణాన్ని, సాయంత్రం సీతారామ స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు.

మోడల్ ఎంసెట్‌ను జయప్రదం చేయండి

కడప ఎడ్యుకేషన్: రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన మోడల్ ఎంసెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్ఎస్‌యూ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసుకుని ప్రతి విద్యార్థి ఈ ఎంసెట్ ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ఎగ్జామ్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ మోడల్ ఎంసెట్ వల్ల త్వరలో ప్రభుత్వం నిర్వహించబోయే పరీక్షను ఎలాంటి భయం లేకుండా రాయవచ్చన్నారు. రాష్ట్ర కార్యదర్శి కిషోర్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల సహపంక్తి భోజనం



సహపంక్తి భోజనం చేస్తున్న బీజేపీ నేతలు

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామం కొత్తపల్లె దళితవాడలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శివగంగిరెడ్డి తెలిపారు. అనంతరం హరిజనవాడ వాసులతో బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు జయశంకర్, రాయచోటి పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు సుబ్బయ్య స్వామి, హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలి



వీఆర్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

పెనగలూరు : స్పందనలో వచ్చే అర్జీలపై సత్వరం పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీధర్‌రావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలపై గానీ, సచివాలయాలు ద్వారా వచ్చే అర్జీలపై గానీ ఆలస్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. అలాగే పెండింగ్ ఫైల్స్ ఉంటే వాటిపై సమస్యలు లేకుండా చేయాలన్నారు. మండలంలో ఎక్కడా ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వీఆర్ఏలు ఆయా ప్రాంతాలలో ఎలాంటి కబ్జాలు జరిగినా సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమౌళి, సర్వేయర్ ఓబయ్య, వీఆర్‌ఓలు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌రావు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, కొత్తపల్లికి చెందిన విశ్వనాథరెడ్డి, వీఆర్‌ఓ శ్రీను తదితరులు ఆయన వెంట ఉన్నారు.

నేడు మహాత్మ పూలే విగ్రహావిష్కరణ



పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతీరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన పూలే విగ్రహావిష్కరణకు సంబంధించిన పనులను పరిశీలించి మాట్లాడారు. దశాబ్దాల కిందటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడి బడుగు, బలహీనులకు ఆత్మస్థైర్యాన్ని నింపిన పోరాట యోధుడు పూలే అని అన్నారు. పూలే విగ్రహావిష్కరణ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, చిట్వేలి, కోడూరు మండలాల పార్టీ కన్వీనర్లు చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, ఉప సర్పంచ్ తోట శివసాయి, సీహెచ్.రమేష్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కవిగా తలారి కుళ్లాయప్ప



తలారి కుళ్లాయప్ప సత్కరిస్తున్న దృశ్యం

చిన్నమండెం : అమ్మపై కవితా గానం చేసి ఉత్తమ కవిగా కలిబండ గ్రామానికి చెందిన తలారి కుళ్లాయప్ప అందుకున్నారు. సోమవారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ప్రపంచ శ్రీశ్రీ కళావేదికలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మపై కవితా గానం చేసి ఉత్తమ కవిగా తలారి కుళ్లాయప్ప నిలిచారు. దీంతో ఆయన్ను పలువురు సాహితీవేత్తలు ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు.

ఆర్టీసీని ఆదరించండి

మదనపల్లె సిటీ: ఆర్టీసీని ఆదరించాలని ఆర్టీసీ డిపో-1 మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం డిపో కార్యాలయంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల కోసం స్టార్ లైన్ బస్సును మదనపల్లె-హైదరాబాద్‌కు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. తక్కువ చార్జీలతో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ప్రతి సోమవారం మల్లయ్యకొండ, ప్రతి పౌర్ణమికి అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నామన్నారు. ప్రయాణికులను గౌరవించి సంస్థ ఆదాయం పెంచాలన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా ఆది దంపతుల కల్యాణం

కడప కల్చరల్ : కడప నగరం మోచంపేటలోని శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. తొలుత ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించి వధూవరులుగా ప్రత్యేక అలంకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కల్యాణమూర్తులను కొలువుదీర్చారు. అనంతరం అర్చకులు రవిశంకర్ ఆధ్వర్యంలో వేద పండితుల బృందం ఆది దంపతుల కల్యాణాన్ని క్రమంగా నిర్వహించారు. భక్తుల పంచాక్షరి నామ జపం వద్ద కల్యాణోత్సవాన్ని కోలాహలంగా సాగింది. దేవదాయశాఖ కడప గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓ ఎ.శ్రీధర్ పర్యవేక్షణలో కల్యాణం అనంతరం స్వామి, అమ్మవార్లను ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అర్హులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి

కడప ఎడ్యుకేషన్ : డీఎస్సీ-98 అర్హులైన అభ్యర్థులందరికీ త్వరగా ఉద్యోగాలు ఇవ్వాలని సోమవారం కడప డీఈఓ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 580 మంది డీఎస్సీ-98లో వెరిఫికేషన్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి విద్యాశాఖ అధికారులు జాబితాను పంపారన్నారు. కానీ జిల్లాలో 172 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇస్తున్నారని మిగతా వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. డీఎస్సీ-98 అభ్యర్థులు చంద్రమౌళి, మురళీమోహన్‌రెడ్డి, ఎరుకలయ్య, శివాజీ, సుధాకర్, నారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, రమణారెడ్డి, జనార్ధన్, గురప్ప, చంద్రశేఖర్, వెంకటరమణ, రమేష్, పుల్లయ్య, వాసు, రామోహన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విరూపాక్షేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దతిప్పసముద్రం: చైత్రమాసం సందర్భంగా స్థానిక శ్రీ ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో ఆలయంలో గణపతి పూజ, గంగ పూజ, పుణ్యవహము, గోపూజ, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, మంత్రపుష్పం, త్రయోదశి నమస్కారం, తదితర పూజలు చేశారు. అలాగే మహా మంగళ హారతి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు



వైద్యసిబ్బందికి సూచనలిస్తున్న దేవశిరోమణి

రాయచోటి అర్బన్ : విధి నిర్వహణలో అలసత్వం వహించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ డెమో దేవశిరోమణి అన్నారు. డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు ఆమె సోమవారం పట్టణంలోని కొత్తపల్లె అర్బన్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. పీఎంఎస్ఎంఏ ప్రోగ్రాం రికార్డులు, సేఫ్ డెలివరీ క్యాలెండర్, గర్భిణులకు వివిధ పరీక్షల నిర్వహణ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. పీఎంఎస్ఎంఏ జరిగే రోజు ఉద్యోగులంతా తప్పనిసరిగా విధులకు హాజరై సేవలందించాలంటూ కోరారు. హెచ్ఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ లెప్రసీ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య విద్య గురించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. హెచ్ఈ రాజశేఖర్ మాట్లాడుతూ సేఫ్ డెలివరీ క్యాలండర్‌ను నెలనెలా తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యూపీహెచ్‌సీ వైద్యుడు సాయిశివమణి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరరెడ్డి, వైద్యసిబ్బందిలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు సురక్షితం



గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యాధికారిణి సృజన

నందలూరు(రాజంపేట): ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు సర్రక్షితమని వైద్యాధికారిణి సృజన అన్నారు. సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. గర్భిణీలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. 62 మంది గర్భిణులకు రక్త పరీక్షలు, ఆరోగ్య పరీక్ష, పోషకాహారం, ఔషదాలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతుంటాయన్నారు. 20 మంది హై రిస్క్ కేసులకు రెఫరల్ సదుపాయాలను కల్పించామన్నారు.మండల వైద్యుడు డా.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 9, 10లో జరిగే కార్యక్రమంలో గర్భిణులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు హిమశంకరి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందుకు హాజరైన జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ఒంటిమిట్ట: మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలోని ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందుకు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, రాచపల్లి సర్పంచ్ బాదుల్లాబీ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దీవించమ్మా.. పాలేటి గంగమ్మా



గంగమ్మ గుడి వద్ద బోనాలతో మహిళలు

కురబలకోట: కాలం మారుతున్నా చెదరని అస్థిత్వం. తరాలుగా వస్తున్న మరువని ఆచారం. కట్టుబాట్లును వీడని సంస్కృతి. సంప్రదాయానికి తరగని గౌరవం. కురబలకోట మండలం తెట్టు పాలేటి గంగమ్మ జాతరలో సోమవారం సాయంత్రం కన్పించిన ఈ దృశ్యం చూపరులకు ఉద్వేగాన్ని కల్గించింది. వందల మంది మహిళలు ఒక్కసారిగా డీలు బోనాలు నెత్తిన బుట్టతో రావడం ఆకట్టుకుంది.